# సంక్షేమ పథకాలే..గెలిపిస్తాయి



ఆసిఫ్‌నగర్‌లో ప్రచారంలో భాగంగా కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న నాంపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కుమార్ గౌడ్



లంగర్‌హౌస్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్వాన్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ, నాయకులు శేఖర్ రెడ్డి, చందు

మెహిదీపట్నం, నవంబర్ 19 : ప్రజలకు అభివృద్ధిని అందించే పార్టీ బీఆర్‌ఎస్ ఒక్కటే పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీలు మోసకారి మాటలతో మోసం చేస్తాయని నాంపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్‌నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ పథకాలను అందించిన ప్రభుత్వం బీఆర్‌ఎస్ అని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని దీమా వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చెన్నబత్ని లక్ష్మీనారాయణ, నాయకులు సి.సంజయ్, అబ్దుల్ కలీం, ధరమ్‌వీర్‌సింగ్, ప్రదీప్‌కుమార్ అగర్వాల్, ప్రియాంక గౌడ్, మెట్టు నట్‌రాజ్, చింతల అశోక్ ముదిరాజ్ పాల్గొన్నారు.

### లంగర్‌హౌస్‌లో మిత్ర కృష్ణ ప్రచారం

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన సీఎం కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయడానికి ప్రజలు బీఆర్‌ఎస్‌కే ఓటు వేయాలని కార్వాన్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. ఆదివారం లంగర్‌హౌస్ డివిజన్‌లో నాయకులు కె.సి.శేఖర్‌రెడ్డి, చంద్రకాంత్, గడ్డి చందు, కార్తీక్, వినోద్‌లతో కలిసి మిత్ర కృష్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ఎన్నో పథకాలను అమలు చేసిందని, ఇలాంటి లబ్ధి చేకూరే పథకాలు అమలు కావాలంటే కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయాలని పిలుపునిచ్చారు.

### జోరు పెంచిన ముప్పిడి సీతారాంరెడ్డి

చాంద్రాయణగుట్ట, నవంబర్ 19 : కట్టు కథల మ్యానిఫెస్టోతో కాంగ్రెస్ కుట్ర చేస్తున్నదని చాంద్రాయణగుట్ట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి అన్నారు. ఆదివారం గులాబీ శ్రేణులతో కలిసి సీతారాంరెడ్డి జంగమ్మెట్ డివిజన్ బస్తీల్లో ప్రచారం నిర్వహించారు. తెలంగాణ సర్కార్ పథకాలు నేడు ప్రతి ఇంట్లో సద్వినియోగం చేసుకున్న వారే ఉన్నారన్నారు. ప్రజల బాధలను పట్టించుకొని కాంగ్రెస్ ఓట్ల రాజకీయం చేస్తుందన్నారు. అధికారం కోసం తప్ప సమస్యలపై కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రేమ లేదన్నారు. ప్రచారంలో సీనియర్ నాయకురాలు ముప్పిడి శోభారెడ్డి, స్వరూప రాంసింగ్, సభావత్ గిరిధర్ నాయక్ పాల్గొన్నారు.

### జాతీయ జెండా..
### మరోపక్క బీఆర్‌ఎస్ జెండాతో ప్రచారం

యాకుత్‌పుర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డికి ప్రచారంలో ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. గల్లీ గల్లీలో గులాబీ జెండా ఎగురుతున్నది. ఆదివారం వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ఉండటంతో సామ సుందర్‌రెడ్డి ప్యాంట్, టీ షర్ట్ ధరించి క్రికెట్‌పై తనకు ఉన్న అభిమానాన్ని చాటుతూ ప్రచారంలో పాల్గొన్నారు. ఓ పక్క జాతీయ జెండా.. మరోపక్క బీఆర్‌ఎస్ జెండా రెపరెపలాడాయి. ప్రచారంలో గౌలిపుర డివిజన్ అధ్యక్షుడు సీఎం ప్రవీణ్‌రాజు, మాజీ అధ్యక్షుడు తిరుపతి శివకుమార్, బొడ్డు సాయిబాబా, తల్లోజు సంతోష్‌చారి, నందు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న చాంద్రాయణగుట్ట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి



జాతీయజెండాతో ప్రచారంలో పాల్గొన్న యాకుత్‌పుర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి

## ప్రజాస్వామ్యంలో ఓటు బ్రహ్మాస్త్రం

అబిడ్స్, నవంబర్ 19 : ప్రజాస్వామ్యంలో ఓటు బ్రహ్మాస్త్రం లాంటిదని బృందావనం శ్రీ ఆనందధామ్ పీఠం ప్రతినిధులు సద్గురు శ్రీ ఋతేశ్వర జీ మహారాజ్ అన్నారు. సీతారాంబాగ్‌లోని శ్రీరామ మందిరంలో నిర్వహిస్తున్న భారత సమృద్ధి యజ్ఞాన్ని సందర్శించగా మాధవీలత ఆయన ఆశీర్వచనాలు పొందారు. మీడియా సమావేశంలో మహారాజ్ మాట్లాడుతూ.. సనాతన ధర్మంపై జాగరూకతతో ఉండాలని పిలుపునిచ్చారు. యజ్ఞ నిర్వాహకురాలు మాధవీలత మాట్లాడుతూ.. కార్తిక పౌర్ణమి ఈ నెల 27న యజ్ఞ సమాప్తి రోజు సాయంత్రం ఆరు గంటలకు దీప ప్రజ్వళన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఋతేశ్వర్ జీతో పాటు వీహెచ్‌పీ రామరాజు, బజరంగ్‌దళ్ మాజీ అధ్యక్షుడు టి. యమన్‌సింగ్, ఫౌండేషన్‌కు చెందిన ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.



### కార్తిక మాసం నేపథ్యంలో..
## పలు శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



ప్రత్యేక బస్సుల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎస్‌ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం

సుల్తాన్‌బజార్, నవంబర్ 19 : కార్తిక మాసం నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని పలు శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్‌ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఈడీ పురుషోత్తం పేర్కొన్నారు. ఎంజీబీఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్‌ఎంలతో నిర్వహించిన సమావేశంలో శైవ క్షేత్రాల పోస్టర్‌ను విడుదల చేశారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి, కాళేశ్వర స్వామి, రామప్పగుడి రామలింగేశ్వర స్వామి, వేయి స్తంభాల గుడి రుద్రేశ్వర స్వామి, పాలకుర్తి సోమనాథ ఆలయం దక్కన్ పంచశైవ క్షేత్రాలకు ప్రతి ఆదివారంతో పాటు కార్తిక పౌర్ణమికి ముందు రోజు హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 2 గంటలకు బయలు దేరి సోమవారం రాత్రికి హైదరాబాద్ చేరుకుంటుందన్నారు. రాజధానిలో రూ.2400 ,సూపర్ లగ్జరీలో రూ.1900, ఎక్స్‌ప్రెస్‌లో రూ.1500 టిక్కెట్‌లను కేటాయించారన్నారు అమరావతి అమరేశ్వరాలయం, భీమవరం సోమేశ్వరాలయం, పాలకొల్లు క్షీర రామలింగేశ్వరాలయం, ద్రాక్షారామం భీమేశ్వరాలయం, సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయం పుణ్య క్షేత్రాలకు గాను ప్రతి ఆదివారంతో పాటు కార్తిక పౌర్ణమి ముందు రోజు సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి దర్శనానంతరం మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటుందన్నారు. రాజధాని రూ.4 వేలు, సూపర్ లగ్జరీ రూ.3200 టి క్కెట్‌ల ధరలను కేటాయించామన్నారు.దర్శనముల టికెట్ల కొరకు స్నాన వసతి కోసం రూ.550 ముందుగానే బస్సులోనే చెల్లించవలెనని, శ్రీశైలంనకు కూడా ప్రత్యేక బస్సులు నడు పుతున్నట్లు వివరించారు. ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని, భక్తులు ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్లలోను, జంట నగరాలలోని సమీప ఏటీబీ ఏజెంట్ల వద్ద ఈ టికెట్‌ల ను www.tsrtc on line.in ద్వారా సీట్ల రిజర్వేషన్ చేసుకోవచ్చని అన్నారు. సమాచారం కోసం ఎంజీబీఎస్ –99592262 57,995922 4911,జేబీఎస్–995 92262 46,డిపోల మేనేజర్స్ 9959226248,9959226249, 9959226250, 9959226149 ,99 59226153 నంబర్‌లలో సం ప్రదించాలని కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ ఏ శ్రీధర్, మహబూబ్‌నగర్ రీజనల్ మేనేజర్ వి.శ్రీదేవి,మెదక్ రీజనల్ మేనేజర్ ప్రభులత, నల్లగొండ రీజనల్ మేనేజర్ శ్రీదేవి, డిప్యూటీ ఆర్‌ఎంలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు



పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సమస్యాత్మక కేంద్రాల వద్ద బందోబస్తును చేపడుతున్నామని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ బాలస్వామి అన్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని గోల్కొండ ప్రాంతంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను డీసీపీ బాలస్వామి, ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ బాలస్వామి మాట్లాడుతూ.. ప్రజలకు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకునేలా అన్నిరకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. **- మెహిదీపట్నం, నవంబర్ 19**

## అభివృద్ధిని అందించాం



ప్రజలకు కష్టాలలో అం డగా ఉంటూ మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధిని అందించామని నాం పల్లి నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలు ఎంఐఎంకు ఓటు వేసి గెలిపించాలని పార్టీ అధ్యక్షుడు, హైదరాబా ద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఆదివారం నాంపల్లి నియోజకవర్గంలోని మల్లేపల్లి డివిజన్ సీతారాం బాగ్, దోబీఘాట్ ప్రాంతాల్లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ మాజిద్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు సయ్యద్ ముస్తాక్ అహ్మద్, జాఫర్‌ఖాన్, తబ్రేజ్, రాకేశ్, సర్దార్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, నవంబర్ 19**



కార్వాన్ నియోజకవర్గం టోలిచౌకి, నానల్‌నగర్, లంగర్‌హౌస్ డివిజన్లలో ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ప్రచారంలో నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్, ఎంఐఎం నాయకులు మహ్మద్ హరూన్ ఫర్హాన్, బద్రుద్దీన్, వజీ ఉజ్జమాసిద్ధిఖీ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, నవంబర్ 19**

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు

సుల్తాన్‌బజార్, నవంబర్ 19 : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ శిక్షణా సంస్థ ఏసీపీ జి.శంకర్‌రాజు అన్నారు. అబిడ్స్ పీఎస్ పరిధిలోని మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2005 – 22 వరకు దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 24.78 లక్షల మంది మరణించారని, 86 లక్షల మందికి పైగా క్షత గాత్రులయ్యారని తెలిపారు. మరణాల సంఖ్యలో ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర తొలి మూడుస్థానాల్లో ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ 8వ, తెలంగాణ 10వ స్థానంలో నిలిచిందన్నారు. కార్యక్రమంలో మెథడిస్ట్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభు, కార్యదర్శి కృష్ణారావు, అబిడ్స్ ట్రాఫిక్ సీఐ రవి కుమార్, ట్రాఫిక్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.